సాక్షి
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం । 29 । అక్టోబర్ । 2023



## కార్తికేయుని ఆలయం మూసివేత

మోపిదేవి: స్థానికశ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని చంద్ర గ్రహణం కారణంగా శనివారం సాయంత్రం వేద పండితులు మూసివేశారు.



## దుర్గమ్మ సేవలో..

ఇంద్రకీలాద్రి: భగవంత్ కేసరి చిత్ర బృందం శనివారం దుర్గమ్మను దర్శించుకుంది. దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్ శ్రీలీల తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు.



## త్వరితగతిన ఎయిర్‌పోర్ట్ కారిడార్..

ఎయిర్‌పోర్టు కారిడార్ పనులను త్వరగా పూర్తి చేయాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ఈ పనులను ఆయన శనివారం పరిశీలించారు. -8లో▸

# కొనకళ్ల.. కట్టుకథలేల!

- కల్లబొల్లి కబుర్లు కట్టిపెట్టండి
- బీసీలకు టీడీపీ ఏం చేసిందో చెప్పండి
- మంత్రిగా దేవినేని ఉమా మనకేం చేశారో తెలియదా?
- బీసీల పరువు తీయొద్దంటూ టీడీపీ నేతల హితవు



బాపట్లలో శనివారం జరిగిన సామాజిక చైతన్య యాత్రకు భారీగా తరలివచ్చిన ప్రజలు

సాక్షి, మచిలీపట్నం: ఉమ్మడి కృష్ణా జిల్లాలోని వెనుకబడిన వర్గాలకు అధికార, ప్రతిపక్ష పార్టీలలో ఏ పార్టీ ఏం చేసిందో నిశితంగా బేరీజు వేసుకుంటే సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి తమకే వస్తుందని టీడీపీకి చెందిన పలువురు సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. టీడీపీ, వైఎస్సార్ సీపీల పాలనా కాలాల్లో జిల్లాలోని బీసీలు, ఇతర పేద వర్గాలకు దక్కిన అధికార, నామినేటెడ్ పదవులను పరిశీలిస్తే వాస్తవాలు తేటతెల్లం అవుతాయని అంటున్నారు. కల్లబొల్లి కబుర్లు, కట్టుకథలు కట్టిపెడితే టీడీపీలో కొనసాగుతున్న బీసీలకు మంచిదని కొనకళ్లకు హితవు పలుకుతున్నారు. సీనియర్ నాయకుడైన కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బీసీలను దగా చేశారంటూ సామాజిక సాధికార బస్సు యాత్రను ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడంపై స్వపక్షీయులే పెదవి విరుస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పేద, బడుగు, బలహీనవర్గాలకు చెందిన సీనియర్ నాయకులకు గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలను గుర్తుచేస్తూ మండిపడుతున్నారు. వైఎస్సార్ సీపీ ఇస్తున్న ప్రాధాన్యతతో టీడీపీకి అసలు పొంతనే లేదని కుండబద్దలు కొడుతున్నారు.



జోగి రమేష్



రాయన భాగ్యలక్ష్మి



చిటికెన వెంకటేశ్వరమ్మ



కర్నాటి రాంబాబు

**అగ్రస్థానం పేదవర్గాల వారికే...**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఎన్నికల ప్రక్రియ ద్వారా దక్కిన, నామినేటెడ్ పదవుల నియామకాల్లోనూ పేదవర్గాలకు అగ్రస్థానం దక్కింది. నూజివీడు, కైకలూరు మినహా తక్కిన ఉమ్మడి కృష్ణాలో ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్‌పర్సన్, కార్పొరేషన్ల మేయర్లు, డెప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, మునిసిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు 403 మందికి ఎన్నికల ద్వారా పదవులు లభించాయి. నామినేటెడ్ కింద వివిధ సాధారణ కార్పొరేషన్లకు సంబంధించి చైర్‌పర్సన్‌లు, డైరెక్టర్లు, కులాల కార్పొరేషన్‌లు, డైరెక్టర్లు, ఏఎంసీ చైర్మన్లుగా 43 మంది నియామకాలు జరిగాయి. బీసీ వర్గాలు 32 శాతం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 34 శాతం (మొత్తం పదవుల్లో 67 శాతం) మంది పదవులు అలంకరించారు.

- బీసీ సామాజికవర్గానికి చెందిన జోగి రమేష్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవి ఓసీలకు రిజర్వు అయినప్పటికీ బీసీ వర్గానికి చెందిన ఉప్పాల హారికకు పదవి దక్కింది. దుర్గ గుడి చైర్మన్‌గా కర్నాటి రాంబాబు, విజయవాడ, మచిలీపట్నం కార్పొరేషన్ల మేయర్లయిన రాయన భాగ్యలక్ష్మి, చిటికెన వెంకటేశ్వరమ్మ పేదవర్గాలకు చెందిన వారు కావడం విశేషం.
- గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జెడ్పీ చైర్ పర్సన్‌గా గద్దె అనురాధ, విజయవాడ మేయర్‌గా కోనేరు శ్రీధర్, దుర్గ గుడి చైర్మన్‌గా యలమంచిలి గౌరంగబాబు.. ఇవే కాకుండా ఇతర ముఖ్యమైన పదవులు చంద్రబాబు సామాజికవర్గం వారికి దక్కాయి.

### నారాయణా.. మీ ఎదుట...

గత ఏడాది గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, యాత, శ్రీశైన తదితర సామాజిక వర్గీయుల వన సమారాధన కైకలూరు పరిధిలో జరిగింది. వైఎస్సార్ సీపీ, టీడీపీ, ఇతర పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్న కార్యక్రమంలో జనరల్ కేటగిరికి చెందిన జెడ్పీ చైర్‌పర్సన్ పదవిని ఉప్పాల హారికకు కేటాయించడం, ఇతర ముఖ్యమైన పదవులు బీసీ వర్గీయులకు ఇవ్వడం అభినందనీయమని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ప్రశంసల్లో ముంచెత్తారని, ఆ సమయంలో కొనకళ్ల నారాయణరావు కూడా అక్కడే ఉన్నారని సీనియర్ నాయకుడు 'సాక్షి'కి వివరించారు. 'గతంలో కొల్లు రవీంద్ర మంత్రిగా కొనసాగినప్పుడు పరిస్థితులు ఏంటో పార్టీలోని వారికి తెలుసన్నారు. కాగిత వెంకట్రావు ఎంతగా మానసిక వేదనకు గురయ్యారో ఆయన సన్నిహితులకు ఎరుకేనని ఆవేదన వ్యక్తం చేశారు. వర్ల రామయ్యకు, జె.ఆర్.పుష్పరాజ్‌కు ఉన్నత పదవులు ఇస్తామని వారికి చివరకు ఏం చేశారో తమకందరికీ తెలియందేమీ కాదన్నారు. ఇవన్నీ తెలిసి కూడా కొనకళ్ల నారాయణరావు మాట్లాడటమే విడ్డూరంగా ఉందని ముక్తాయించారు.

### దేవినేని ఉమాను బతిమాలినా...

టీడీపీ హయాంలో కృష్ణా జిల్లాలో పదవుల విషయంలో ఎవరెవరికి ఎలాంటి ప్రాధాన్యం దక్కిందనేందుకు నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, జిల్లా కమిటీ, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ల పదవులను పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. నీటి పారుదల శాఖ మంత్రిగా జిల్లాకు చెందిన దేవినేని ఉమామహేశ్వరరావు కొనసాగారు. కృష్ణా ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్టు సిస్టమ్ జిల్లా కమిటీ చైర్మన్లలో 32 మందిలో ఇరవై మంది వరకు దేవినేని సామాజిక వర్గీయులే కావడం గమనార్హం. ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా గోపాలకృష్ణతో పాటు ఇతర ముఖ్య పదవులు కూడా మంత్రి వర్గీయులే కొనసాగడం పరిశీలనాంశం. కోట్లాది రూపాయల విలువచేసే పనులను తమ వారి పరిధిలోని కమిటీలకు కేటాయించిన తీరు తేటతెల్లమే. వాటర్ యూజర్ అసోసియేషన్ పదవులను పేద వర్గాల వారికి ఎవరికీ ఇవ్వరా అని మంత్రిని అడిగినా పట్టించుకోనే లేదని టీడీపీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు గుర్తు చేస్తుంటారు. ఈ అంశంపై చంద్రబాబుకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందంటారు.

## న్యూస్‌రీల్

### బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక ప్రారంభం



మచిలీపట్నంటౌన్: కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ -14, 17 విద్యార్థినీ విద్యార్థుల బాల్ బ్యాడ్మింటన్ జిల్లా జట్ల ఎంపికకు శనివారం పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ ఆవరణలో ఈ పోటీలను మచిలీపట్నం డీవైఈఓ యు.వి.సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న క్రీడల్లో మరిన్ని మెలకువలు నేర్చేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ పోటీలకు ఉమ్మడి కృష్ణాజిల్లా నలుమూలల నుంచి 350 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పొరేటర్ రామిశెట్టి వాణిశ్రీ, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాముడి జీవిత చరిత్రను రామాయణ మహాకావ్యంగా మలచిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. మహర్షి వాల్మీకి ఆశయాలను నేటి తరం ఆదర్శంగా సూచించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ పి.సంపత్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. గాయపడిన పక్షి వేదనకు స్పందించిన వాల్మీకి మహర్షి మొదటిసారి శ్లోకాన్ని పలికారన్నారు. ఆ తర్వాత 24 వేల శ్లోకాలతో రామాయణ మహాకావ్యాన్ని రచించారన్నారు. జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందన్నారు. మహర్షి వాల్మీకిని అందరూ ఆదర్శంగా తీసుకుని విద్యావంతులు కావాలన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రుక్మాంగదయ్య, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### 209 మందికి ఉద్యోగ నియామకపత్రాల అందజేత



రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): కొత్తగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన యువత అంకిత భావంతో పనిచేయాలని విజయవాడ డీఆర్‌ఎం నరేంద్ర ఏ పాటిల్ సూచించారు. విజయవాడలోని రైల్వే ఆడిటోరియంలో శనివారం 10వ రోజ్‌గార్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజయవాడ పరిసర ప్రాంతాలకు చెందిన 209 మంది పలు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందారని డీఆర్‌ఎం చెప్పారు. అనంతరం ఉద్యోగాలు పొందినవారికి మల్లాది విష్ణు, నరేంద్ర ఏ పాటిల్ నియామకపత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ రవింద్రబాబు, పోస్టల్‌శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సయ్యద్ అన్సారీ, రైల్వే సీనియర్ డీపీఓ బాల మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి అంబటిపై దాడి చేయించి మాపై విమర్శలా?

**అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు**

అవనిగడ్డ: మంత్రి అంబటి రాంబాబుపై ఖమ్మంలో టీడీపీ నాయకులు దాడిచేసి, తీవ్ర దుర్భాషలాడింది చాలక గన్‌మెన్‌లతో తాము దాడి చేయించినట్లు మాట్లాడుతున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు విమర్శించారు. స్థానిక తన కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు కుమారుడు వివాహ నిశ్చితార్థం కోసం మంత్రి రాంబాబు, తాను ఖమ్మం వెళ్తుండగా కల్యాణ మండపం సమీపంలో ఒక సామాజిక వర్గానికి చెందిన కొంతమంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు అడ్డగించి 'నాలుగు నెలలాగు నీ అంతుచూస్తాం, నిన్ను చంపేస్తాం' అంటూ రాంబాబును బెదిరించి దుర్భాషలాడుతుంటే గన్‌మెన్లు వారిని వారించి పంపించి వేశారని చెప్పారు. దీనిపై కొంతమంది టీడీపీ నేతలు గన్‌మెన్‌లతో మేము దాడి చేయించినట్లు చెప్పడం సిగ్గుచేటన్నారు. ఒక సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టి కుట్రలకు పాల్పడటం టీడీపీకే చెల్లిందన్నారు. చంద్రబాబు జైలులో ఉండాలో, బయట ఉండాలో కోర్టులు నిర్ణయిస్తాయని, తమ నాయకులు, తమ పార్టీ ప్రమేయం లేదని సింహాద్రి రమేష్‌బాబు స్పష్టంచేశారు.

### సరిహద్దు గ్రామాల్లో 174 మంది అరెస్టు

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టీకే రాణా ఆదేశాల మేరకు రూరల్ డీసీపీ అజిత వేజండ్ల ఆధ్వర్యంలో సరిహద్దు గ్రామాల్లో రూరల్ పోలీసులు 11 ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా 143 కేసులు నమోదు చేసి 174 మందిని అరెస్టు చేశారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న 12 వాహనాలను సీజ్ చేసి 405 లీటర్ల మద్యం, 60 లీటర్ల సారాతో పాటు 255 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. రూరల్‌లో 21 ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించి అనుమానితులపై విచారణ చేశారు. ఆయుధాల లైసెన్స్ కలిగిన 123 మంది నుంచి ఆయుధాలను డిపాజిట్ చేసుకున్నారు.

## కనుల పండువగా గిరిప్రదక్షిణ



మంగళ వాయిద్యాలతో కనులపండువగా సాగుతున్న ఆదిదంపతుల గిరి ప్రదక్షిణ



ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై దుర్గా మల్లేశ్వరస్వామి వార్లు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్లు కొలువై ఉన్న ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఉత్సవం శనివారం కనుల పండువగా జరిగింది. లోక కల్యాణార్థం, భక్తజన శ్రేయస్సు, ధర్మ ప్రచారం నిమిత్తం ప్రతి నెలా పౌర్ణమి వేళ ఆది దంపతులైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులతో కలిసి భక్తులు, ఆలయ అధికారులు, వేద పండితులు, ఉభయదాతలు గిరి ప్రదక్షిణ చేస్తున్నారు. ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డులోని కామధేను అమ్మవారి ఆలయం వద్ద దుర్గామల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు స్థానాచార్య శివ ప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఘాట్‌రోడ్డు నుంచి ప్రారంభమైన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాలు, విద్యాధరపురం, సితార, కబేళా, పాల ప్రాజెక్టు, చిట్టినగర్, కొత్తపేట, బ్రాహ్మణ వీధి, ఘాట్‌రోడ్డు మీదగా తిరిగి ఆలయానికి చేరింది. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, డప్పు కళాకారుల విన్యాసాలు, అమ్మవారి నామస్మరణ మధ్య ఊరేగింపు వైభవంగా సాగింది. గిరి ప్రదక్షిణ సందర్భంగా ఆది దంపతులు తమ ఇంటి ముంగిటకు విచ్చేయడంతో పలువురు భక్తులు పూలు, పండ్లు, కొబ్బరికాయలను సమర్పించి పూజలు జరిపించుకున్నారు. పౌర్ణమి రోజు నిర్వహించే గిరి ప్రదక్షిణలో పాల్గొన్న వారి కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకమని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. పాలక మండలి సభ్యురాలు బచ్చు మాధవీకృష్ణ, ఆలయ ఏఈఓ చంద్రశేఖర్, ఈఈ ఎల్.రమాదేవి తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## 4 నుంచి కబడ్డీ మెన్ టోర్నమెంట్, సెలక్షన్స్

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవంబర్ 4, 5 తేదీల్లో కృష్ణా యూనివర్సిటీ కబడ్డీ మెన్ టోర్నమెంట్, సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, టోర్నమెంట్ చైర్‌పర్సన్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన కళాశాలల టీమ్ మేనేజర్స్ వారి అర్హత పత్రాలతో కళాశాలలో ఆర్గనైజింగ్ సెక్రటరీ మండవ కోటేశ్వరరావును 4వ తేదీ ఉదయం 9 గంటలకు కలవాలన్నారు. టోర్నమెంట్ 4వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే వ్యక్తిగత సెలక్షన్స్ ట్రయల్స్‌కు హాజరయ్యే విద్యార్థులు 4వ తేదీ ఉదయం 11 గంటలకు ఆర్గనైజింగ్ సెక్రటరీని సంప్రదించాలని సూచించారు. మరింత సమాచారానికి ఆర్గనైజింగ్ సెక్రటరీ మండవ కోటేశ్వరరావు 72079 98999 నంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు. ఈ అవకాశాన్ని కృష్ణా యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## పోలీసు అమరవీరులకు ఘన నివాళి

**ఏఆర్ గ్రౌండ్స్‌లో ఓపెన్ హౌస్ ప్రారంభించిన సీపీ టి.కె.రాణా**





పోలీసు విధులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీపీ రాణా, ఆయుధాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమర వీరులకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా శనివారం ఘననివాళులర్పించారు. ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగే ఈ కార్యక్రమాన్ని సీపీ రాణా పావురాలు, బెలూన్లను ఎగరవేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ, అరాచక శక్తులను అణచివేసే క్రమంలో అశువులు బాసిన అమర పోలీసు వీరుల త్యాగ నిరతికి చిహ్నంగా, వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఏటా అక్టోబర్ 21వ తేదీ 'పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం' జరుపుకొంటున్నామని పేర్కొన్నారు. ఓపెన్ హౌస్‌లో బాంబుల నిర్వీర్యం, డాగ్ స్క్వాడ్ పనితీరు, డ్రోన్లు, బాడీ కెమెరాలు, వివిధ రకాల ఆయుధాల పనితీరు, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఏపీఎస్‌డీఆర్‌ఎఫ్, సిటీ సెక్యూరిటీ వింగ్, కమ్యూనికేషన్, సైబర్ క్రైమ్, క్రైమ్ స్పాట్, ఆక్టోపస్, ట్రాఫిక్, వాటర్ కెనాన్, వజ్ర, ఫలకాన్ వాహనాల పాత్ర, వాటి పనితీరును పాఠశాల, కళాశాల విద్యార్థులకు సమగ్రంగా వివరించి, పోలీసు విధులపై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన పోలీస్ డాగ్ షో ఆకట్టుకుంది. మూడు రోజుల పాటు జరిగే ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని అందరూ వీక్షించవచ్చని సీపీ రాణా తెలిపారు. ఈస్ట్ డీసీపీ విశాల్ గున్ని, సీఎస్‌డబ్ల్యూ డీసీపీలు ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి, బి.రామకృష్ణ, అడ్మిన్ డీసీపీ ఎం.సత్తిబాబు, క్రైమ్ ఏడీసీపీ పి.వెంకటరత్నం, టాస్క్ ఫోర్సు ఏడీసీపీ రమణమూర్తి, ఏఆర్‌ఏడీసీపీ శ్రీనివాసరావు, పలువురు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## నృత్యాభిషేకం

బెంగళూరుకు చెందిన నాట్యాచారిణి రక్షాకార్తీక్ బృందం 'త్యాగరాజ కృతి వైభవం' అంశంగా చేసిన నృత్యాభిషేకం అలరించింది. ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం ఆధ్వర్యంలో విజయవాడ మొగల్రాజపురం పీబీ సిద్ధార్థ కళాపీఠం వేదికపై ప్రదర్శించిన నృత్యాలు ఆద్యంతం సమ్మోహనంగా సాగాయి. ప్రేక్షకుల కరతాళ ధ్వనులందుకున్నాయి.



- విజయవాడ కల్చరల్

## ఆటో ఢీకొని భవన నిర్మాణ కార్మికుడి మృతి



కంకిపాడు: ఆటో ఢీకొని భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని పునాదిపాడు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ కె.సుధాకర్ కథనం మేరకు మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన అమర్లపూడి శ్రీనివాసరావు (42) తాపీ కార్మికుడు. శుక్రవారం రాత్రి మోటారు బైక్‌పై గొల్లగూడెం నుంచి పునాదిపాడు మీదుగా ఉప్పలూరు వైపు వెళ్లేందుకు వాహనాన్ని తిప్పటంతో ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొట్టింది. ఈ ఘటనలో శ్రీనివాసరావు తీవ్ర గాయాలపాలయ్యాడు. బాధితుడిని వైద్యం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. ఆసుపత్రి వర్గాల సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# భయపెడుతున్న బ్రెయిన్ స్ట్రోక్

- లక్షణాలు గుర్తించిన నాలుగున్నర గంటల్లోనే ఆస్పత్రికి వెళ్లాలి
- బీపీ, మధుమేహం, కొలెస్ట్రాల్ అదుపులో ఉంచుకోవాలి
- వ్యాధిపై విస్తృత అవగాహన అవసరం
- నేడు వరల్డ్ స్ట్రోక్ డే



బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు

లబ్బీపేట(విజయవాడ తూర్పు): ఒకప్పుడు 50 ఏళ్లు దాటి వారికి పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్) వచ్చే అవకాశం ఎక్కువగా ఉండేది. కానీ మారిన అలవాట్ల రీత్యా ఇప్పుడు మూడు పదుల వయసులోనే ఈ బ్రెయిన్ స్ట్రోక్ భయపెడుతోంది. ఇది ఎలాంటి ముందస్తు సూచనలు లేకుండా వస్తుందని వైద్యులు చెబుతున్నారు. రక్తప్రసరణలో అవరోధం, నరాలు చిట్లడం బ్రెయిన్ స్ట్రోక్‌కు ప్రధాన కారణాలు. మెదడుకు ఆక్సిజన్, పోషకాలను తీసుకెళ్లే రక్తనాళాలు చిట్లిపోవడం, రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడటం వలన, మెదడులోని ఆ భాగం కణ మరణానికి దారి తీసి స్ట్రోక్‌కు గురవుతారు. ఇలా కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, ఒకవేళ వస్తే నాలుగున్నర గంటల్లోపే ఆస్పత్రికి చేరుకోవడం కీలకమని వైద్యులు సూచిస్తున్నారు. ప్రపంచ స్ట్రోక్ డే సందర్భంగా స్ట్రోక్ లక్షణాలపై ఈ ఏడాది విస్తృత అవగాహన కలిగించడం, తొలి దశలో చికిత్స పొందేలా చూడటం, రాకుండా ముందుగా జాగ్రత్త పడటం వంటి అంశాలపై వైద్యులు అవగాహన కలిగించనున్నారు.

**రకాలు: ఇస్కిమిక్, హెమరైజ్డ్**

ఇస్కిమిక్ : ధమనిలో అడ్డంకుల కారణంగా స్ట్రోక్ వస్తుంది. మెదడు రక్తనాళం సన్నబడటం, అవరోధం ఏర్పడటం వల్ల వస్తుంది. బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యే వారిలో 85 శాతం మంది ఈ రకం స్ట్రోక్‌కు గురవుతుంటారు.

- కొందరిలో తాత్కాలిక ఇస్కిమిక్ ఎటాక్ ఉంటుంది. ఐదు నిమిషాల కంటే తక్కువసేపు లక్షణాలు కనిపించి ఎలాంటి నష్టాన్ని కలిగించదు.
- ఈ రకం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన వారు నాలుగున్న గంటల్లోపు ఆస్పత్రికి చేరుకుంటే త్రోంబలైజ్ ఇంజెక్షన్ ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చు.

హెమరైజ్డ్: రక్తనాళం లోపలి నుంచి లీకేజీ, ధమని చిట్లడం వలన ఈ రకం స్ట్రోక్ వస్తుంది. మెదడు రక్త స్రావం రక్తనాళాలను ప్రభావితం చేసే అనేక పరిస్థితుల ఫలితంగా ఇది వచ్చే అవకాశం ఉంది.

**ఎవరికి వస్తుంది**

- బీపీ, మధుమేహం అదుపులో లేని వారు
- అధిక కొలెస్ట్రాల్, ఒబెసిటీ ఉన్న వారు
- గుండె జబ్బులు ఉన్న వారు
- కుటుంబ సభ్యుల్లో స్ట్రోక్ వచ్చిన వారు
- స్మోకింగ్, ఆల్కహాల్ అలవాట్లు ఉన్న వారు

**ఏం చేయాలి**

- క్రమం తప్పకుండా మందులు వాడుతూ రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలి.
- జీవనశైలిని మార్చుకుని, వ్యాయామం, యోగా వంటి వాటిపై దృష్టి పెట్టాలి.
- ఆల్కాహాల్, సిగరెట్ మానుకోవాలి.
- ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలి.
- ఒకసారి స్ట్రోక్ వచ్చిన వారు రెండోసారి రాకుండా మందులు సక్రమంగా వాడటం, బీపీ, మధుమేహం నియంత్రణలో ఉంచుకోవాలి.
- అవసరమైతే వైద్యుల సూచన మేరకు రక్తం పలచబడే మందులు వాడాలి.

### స్ట్రోక్ లక్షణాలు

- మాట నత్తిగా, ముద్దగా రావడం
- మూతి వంకరపోవడం
- చేయి, కాలు బలహీనపడటం
- కొందరిలో ఫిట్స్ రావడం
- కంటి చూపులో ఇబ్బంది
- జ్ఞాపకశక్తి కోల్పోవడం
- బ్యాలెన్స్ తప్పడం

### 24 గంటల తర్వాతే వస్తున్నారు



బ్రెయిన్ స్ట్రోక్‌పై మరింత విస్తృత అవగాహన అవసరం. స్ట్రోక్‌కు గురైన నాలుగున్నర గంటల్లో ఆస్పత్రికి వస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయి. నేటికీ చాలా మంది స్ట్రోక్‌కు గురైన 24 గంటల తర్వాతే వస్తున్నారు. మూడు పదుల వయసులోనే స్ట్రోక్‌కు గురయ్యే వారిలో ధూమ, మద్యపానం అలవాట్లు ఉన్న వారే ఎక్కువ. ప్రభుత్వాస్పత్రికి రోజూ మూడు నుంచి ఐదుగురు స్ట్రోక్ బాధితులు వస్తున్నారు. ఇక్కడ అత్యాధునిక స్ట్రోక్ యూనిట్ అందుబాటులో ఉంది. ఒకసారి స్ట్రోక్‌కు గురైన వారు, రెండోసారి రాకుండా జాగ్రత్త పడాలి. సక్రమంగా మందులు వాడి, బీపీ, మధుమేహం అదుపులో ఉంచుకోవాలి.

– డాక్టర్ డి.వి. మాధవి కుమారి, న్యూరాలజిస్ట్ ప్రభుత్వాస్పత్రి

## త్వరితగతిన ఎయిర్‌పోర్ట్ కారిడార్ పనులు

**వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

పటమట(విజయవాడతూర్పు): జాతీయ రహదారి 16 వెంబడి జరుగుతున్న గన్నవరం ఎయిర్‌పోర్టు కారిడార్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పనులు పరిశీలించారు. ఫుట్ పాత్ నిర్మాణం నాణ్యంగా చేయాలని, రహదారి వెంట గ్రీనరీ, సుందరీకరణ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు పనులు స్వయంగా పర్యవేక్షిస్తానని పేర్కొన్నారు. రోడ్డు వెంబడి డ్రెయిన్లలో పూడిక తొలగించాలని చెప్పారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఫుట్ పాత్ నిర్మాణంలో దాదాపు 85 శాతం పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. త్వరలోనే కారిడార్ అందుబాటులోకి వస్తుందని కమిషనర్ వెల్లడించారు.

## పుల్లేరులో దూకి వ్యక్తి ఆత్మహత్య

ఉయ్యూరు: పుల్లేరులో దూకి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన శనివారం రాత్రి మండలంలోని చిన ఓగిరాల గ్రామంలో చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఎర్రా నాగరాజు (22) వ్యవసాయ కూలీ. కొద్దికాలంగా భార్యాభర్తల మధ్య మనస్పర్థల కారణంగా దూరంగా ఉంటున్నారు. గ్రామంలో తల్లి వద్దే నాగరాజు ఉంటున్నాడు. శనివారం ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లాడు. పని ముగించుకుని తిరిగి వస్తూ చిన ఓగిరాల వంతెన పై నుంచి పుల్లేరు కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై మృతుడి సోదరుడు వీరాస్వామి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అవినాష్ తెలిపారు.

## కుటుంబ కథా చిత్రం భగవంత్ కేసరి

**చిత్ర కథానాయిక శ్రీలీల**



భగవంత్ కేసరి చిత్రంలో హీరోయిన్ శ్రీలీల, ఇతర సభ్యులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రం భగవంత్ కేసరి అని ఆ సినిమా హీరోయిన్ శ్రీలీల అన్నారు. ఆ చిత్ర యూనిట్ సభ్యులు శనివారం నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా బెంజిసర్కిల్ సమీపంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హీరోయిన్ శ్రీలీల మాట్లాడారు. ఈ సినిమాకు ఇంతటి విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తన కెరియర్ తొలిరోజుల్లోనే బాలకృష్ణ వంటి హీరోతో నటించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సినిమాలో తొలిసారిగా ఫైట్ చేయడం చాలా థ్రిల్లింగ్ అనిపించిందన్నారు. ఇలాంటి అవకాశం ఇచ్చిన దర్శకుడు అనిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ ఈ కథ రాసేటప్పుడే బాలకృష్ణను హీరోగా అనుకుని రాసినట్లు చెప్పారు. పెళ్లి సందడి చిత్రంలో శ్రీలీల యాక్టింగ్ చాలా బాగా అనిపించిందని పేర్కొన్నారు. అప్పుడే ఈ చిత్రానికి తనే కరెక్ట్ నటి అని ఫిక్స్ అయినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకూ ఏడు సినిమాలు తీశానని, అన్నీ ఘన విజయం సాధించాయని వివరించారు. నటుడు మురళీ, నిర్మాతలు సాహూ గారపాటి, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 255 కిలోల గంజాయి పట్టివేత



కీసర టోల్‌ప్లాజా వద్ద సీజ్ చేసిన కంటైనర్

కంచికచర్ల : కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తున్న 255 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్న ఘటన మండలంలోని కీసర టోల్‌ప్లాజా వద్ద శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎస్ఐ పీవీఎస్ సుబ్రహ్మణ్యం కథనం మేరకు... వాహనాల తనిఖీల్లో భాగంగా ఓ కంటైనర్‌ను పరిశీలించగా గంజాయి బండిల్స్ కనిపించాయని చెప్పారు. విశాఖపట్నం నుంచి హర్యానా రాష్ట్రానికి గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామని పేర్కొన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేశామన్నారు. హర్యానా రాష్ట్రానికి చెందిన హిమాన్షు భాటి, అజిత్ యాదవ్, హియాన్స్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సెప్టిక్ బావిలో పడి మహిళ మృతి



ఆదిలక్ష్మి (ఫైల్)

జి.కొండూరు: సెప్టిక్ బావిలో పడి మహిళ మృతి చెందిన ఘటనపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. మండల కేంద్రానికి చెందిన బత్తుల ఆదిలక్ష్మి (34), నర్సింహారావు దంపతులు స్థానిక చెరువు కాలనీలో గత కొన్నేళ్లుగా నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దర కుమార్తెలు. కాగా ఆదిలక్ష్మి శుక్రవారం సాయంత్రం సమయంలో ఇంటి ఆవరణం శుభ్రపరిచే క్రమంలో చీపురుతో ఊడ్చుకుంటూ ఇంటి పక్కనే ఉన్న సెప్టిక్ బావి మూతపైకి వెళ్లింది. దీంతో మూత విరిగి బావిలో పడిపోయింది. సాయంత్రం పాఠశాల నుంచి వచ్చిన ఇద్దరు కుమార్తెలు తల్లి కనిపించడం లేదని వెతకసాగారు. సమీపంలో నివాసం ఉంటున్న వాళ్ల నానమ్మ లక్ష్మి ఇంటికి వెళ్లి విషయం చెప్పారు. దీంతో అందరూ కలిసి వెతుకుతుండగా సెప్టిక్ బావిలో ఆదిలక్ష్మి పడిపోయి కన్పించింది. దీంతో పిల్లలు ఇద్దరూ కేకలు పెట్టడంతో ఇరుగుపొరుగు వారు వచ్చి నిచ్చెన సాయంతో పైకి లాగారు. మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి భర్త నర్సింహారావు ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధర్మరాజు తెలిపారు.



# సాక్షి సండే క్లాసిఫైడ్స్

### EDUCATION

■ శ్రీనివాస బిస్నెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

### HOME TUITIONS

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749

### REAL ESTATE

■ శ్రీ గురుదత్త రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ: ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అపార్ట్‌మెంట్స్ అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్ర॥ Opp: నారాయణ కాలేజి, భవానీపురం, VJA-12. ✆ 99519 75441

■ మచిలీపట్నం జ్యూయలరీ పార్కు పక్కన పోర్టు రోడ్డును అనుకుని ఉన్న వెంచర్‌లో మరియు మెడికల్ కాలేజీ పక్కన ప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర : 92467 82889

■ గుంటూరు జిల్లా గోరంట్ల, పెదకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో అ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388

■ విజయవాడ సిటీ, బందర్‌రోడ్‌లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ఇండిపెండెంట్ హౌసెస్, విల్లాస్, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు ఓపెన్ ప్లాట్లు కొరకు. ✆ 91107 53627

### FLAT FOR SALE

■ 2 BHK Flat for Sale. 840 S.ft. 1st Floor, Surya Lakshmi Apartment, Ayodhya Nagar, Vijayawada. ✆ 73827 57825

■ 3 BHK Flats (Owners Share) Available in S & S Green Fields, Tadigadapa. Contact ✆ 8885440888.

■ పద్మజ రెసిడెన్సీ బుద్ధవరం రోడ్డు, వాసవి కళ్యాణ మండపం ఎదురుగా, గన్నవరం 2 BHK (1150 S.ft) ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. గృహప్రవేశమునకు సిద్ధంగా వున్నవి ✆ 98666 27277

■ VJA, మధురానగర్, BRTS రోడ్ దగ్గరలో లగ్జరీ 3 BHK ఫ్లాట్స్ అన్ని సకల సౌకర్యాలతో వెంటనే గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర :✆ 90305 06249

■ LIC కాలనీ, నెల్సన్ మండేలా పార్క్ ఎదురురోడ్‌లో సూపర్ లగ్జరీ 4 BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో విలాసవంతమైనవి అమ్మకానికి కలవు. సంప్ర : ✆ 90305 06249

■ అయోధ్యనగర్ మెయిన్‌రోడ్డు, శివ కామేశ్వరి గుడి దగ్గర, సూర్యబాల అపార్ట్‌మెంట్ నందు 2 B/R ఫ్లాట్ గ్రౌండ్‌ఫ్లోర్, ఈస్ట్‌ఫేస్ గలది అమ్మకము. Ph: 99591 65549, 85002 78281

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (టోటల్ ప్లింత్ ఏరియా 1431 చ.అ.) 4th ఫ్లోర్, 2 ఫ్లాట్స్ E/F, W/F అమ్మకం. ✆ 98492 42413

■ విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేట రైల్వే ఎంప్లాయీస్ కాలనీలోని రమ్య రెసిడెన్సీ నందు 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు ✆ 92464 72213, 94404 42526

■ కానూరు, మహదేవపురం కాలనీ వద్ద ఫుల్లీ ఫర్నిష్డ్ 2 B/R ఫ్లాట్స్, కార్ పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలవు ✆ 81211 51014

■ పోరంకి ప్రభునగర్‌లో 3 BHK తూర్పుఫేస్ (1940 S.Ft) ఫ్లాట్స్ 1st & 2nd ఫ్లోర్స్‌లలో కార్‌పార్కింగ్‌తో అమ్మకమునకు కలవు. రేటు 75 లక్షలు. సంప్ర. ✆ 93915 26540

■ యనమలకుదురు, శివాలయం దగ్గర, మండపం సెంటర్ 3 BHK CRDA అప్రూవల్ Total ఏరియా 1560 ఫుల్ ఫర్నిచర్ విత్ కార్ పార్కింగ్ ✆ 96663 81666 లిఫ్ట్ సౌకర్యం కలదు.

■ విజయవాడ, గొల్లపూడి, సాయిపురం కాలనీ, సాయిబాబా గుడి ప్రక్క రోడ్ లోని గ్రూప్ హౌస్‌లో ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్, 1st ఫ్లోర్, తూర్పు ఫేసింగ్, 1100 చ.అడుగులు (ప్లింత్ ఏరియా 850 చ.అడుగులు) కార్ పార్కింగ్ తో అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 70132 37667

■ VJA సిటీ : రామవరప్పాడు ఫ్లయ్ ఓవర్ అప్రూవ్డ్ లే అవుట్ LP No : 7/2023 గేటెడ్ కమ్యూనిటీలో 60/40 B.T.రోడ్, చిల్డ్రన్స్‌పార్క్, UG డ్రైనేజ్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్ : ఫంక్షన్‌హాల్, ID గేమ్స్, విల్లాస్ - లిఫ్ట్ సౌకర్యం & ఓపెన్ ప్లాట్స్ కలవు. బ్యాంక్‌లోన్ చ॥గ॥ 20,000/- వచ్చును. ఫోన్ : 77993 36777

■ విజయవాడ, కానూరు బందర్ రోడ్డుకు అతి సమీపంలో, మన కళ్యాణ మండపం దగ్గర, ప్రీమియం 3 BHK (2400 Sft) ఫ్లాట్స్ అమ్మకం. ఫుల్లీ వెంటిలేషన్, 1 ఫ్లాట్ / ఫ్లోర్, బిల్డింగ్ 80 ఫీట్ మహదేవపురం రోడ్డు. ఫోన్ : 72072 60856

■ 2 BHK, 3 BHK అపార్టుమెంట్లు అందుబాటు ధరలో అమ్మకం. విజయవాడ, మంగళగిరి NRI హాస్పిటల్ వెనుక గేటెడ్ ట్రిపుల్ గార్డెన్స్‌నందు కొనదలచిన వారు కాల్ చేయండి. ఫోన్ : 98480 82879

■ SKS ROYAL MEADOWS APPTS, 2015 construction F.No.309, 3rd Flr, 1186 sft, 2BHK with Car park, Patamata, Near NSM School (500mts), Kisaan vari Veedhi, Vijayawada, Ph: 91777 17512

■ "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003.

### HOUSE FOR SALE

■ తోట్లవల్లూరు మండలం, భద్రిరాజుపాలెంలో 5 సెంట్లులో రేకుల షెడ్డు ఇల్లు అమ్మకానికి కలదు. ✆ 89789 37585

■ విజయవాడలో కోటి-కోటిన్నరలో కొత్త బిల్డింగ్స్ మరియు నున్నలో 5 ఫ్లోర్స్ బిల్డింగ్స్‌కు, దాక్షల స్థలాలకు మర్చ, మామిడి, జామ, నిమ్మ, టేకు మొక్కలతో 25 సెంట్లు ఫామ్ ల్యాండ్స్ గల బాహుబలి రిసార్ట్స్ అమ్మకం. ఇళ్ళ నిర్మాణాలకు పార్ట్‌నర్స్ కావలెను. ✆ 93462 07177

■ అజిత్‌సింగ్ నగర్: రాధా నగర్ లో తూర్పు ఫేసింగ్ తో 72చ.గ.లో నిర్మించిన G+1 ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. ప్రశాంతినగర్ లో 188 చ.గ. ఖాళీ స్థలం అమ్మకం. ఫోన్ : 9502405777

### LAND FOR SALE

■ విశాఖలో పరవాడ దీపాంజలి నగర్ ఎదురుగా VUDA వెంచర్స్ అనుకొని 20 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983

■ కాకినాడ to యానాం రోడ్ మట్లపాలెం నందు 16 ఎకరాలు రొయ్యల చెరువు అమ్మకానికి కలదు. సంప్ర: 86882 65996

### PLOT FOR SALE

■ పోరంకి హైస్కూల్ పక్కన మహాలక్ష్మి నగర్ వద్ద 250 గజాల లేఅవుట్ ప్లాటు sq 35000, కామినేని హాస్పిటల్ వద్ద 190 &177 గజాల LRS లేఅవుట్ ప్లాటులు sq 24000 & 35000/- ✆ 9290763488 (SK. KHAJA జన చైతన్య, రాఘవ, లింగమనేని వెంచర్ ప్లాట్లు రీసేల్ అమ్మకం)

■ నున్న ఇళ్ళమధ్యలో పుచ్చలపల్లి కాలనీలో తారు రోడ్, కరెంట్, వాటర్‌లైన్‌తో ఇల్లు నిర్మించడానికి సిద్ధంగా ఈస్ట్, వెస్ట్ & కార్నర్ ప్లాట్లు Gh : రూ. 13,000/- కొండేటి రాంబాబు ✆ 98496 08527

■ కంచికచర్లకు అతి దగ్గరలో ఒకప్పుడు 100 గజాల ప్లాటు 6 లక్షలు కలది ఇప్పుడు కేవలం 2,49,999/- మాత్రమే. కేవలం 5 ప్లాట్లు మాత్రమే కలవు. ✆ 72073 17577.

■ విజయవాడ సిటీ అనుకొని 1 టౌన్ అంబాపురం 100 అ॥లు పైపులరోడ్డు వెస్ట్ బైపాస్ మధ్య APCRDA అప్రూవ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ 70% లోన్‌తో కలవు ✆ 94923 85444

■ VJA గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి 1 KM లో HCL మేధా టవర్స్‌కి అతి సమీపంలో AP CRDA గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ 70% లోన్‌తో కలవు ✆ 94914 75797

■ విజయవాడ నగరానికి అతి చేరువలో 50 ఎకరాల అతి పెద్ద CRDA గేటెడ్ కమ్యూనిటీ నందు ఓపెన్ ప్లాట్లు, హౌస్‌లు & విల్లాలు కలవు. Ph: 99668 62058

■ విజయవాడ రామవరప్పాడు రింగ్ దగ్గరలో, కంకిపాడులో అద్భుతమైన అప్రూవ్డ్ ప్రాజెక్ట్‌లలో విల్లాలు & విల్లా ప్లాట్లు కొరకు సంప్ర : 92939 51718

■ ఫ్లాట్స్ & హౌసెస్ అమ్మకం. మినీ గేటెడ్ CRDA అప్రూవ్డ్, పెనమలూరులో గజం 20వేలు, హౌస్ 65లక్షలు, కంకిపాడులో గజం 14వేలు, నెప్పల్లి హైవే ఫేసింగ్‌లో 14వేలు, కనుమూరులో 6వేలు, ముస్తాబాద్‌లో 14వేలు. సంప్ర॥ 9573825589

### TO-LET

■ గుణదల, విశాల్ మెగా మార్ట్ దగ్గర 2 BHK ఇండిపెండెంట్ హౌస్, గ్రౌండ్ ఫ్లోర్ కార్ పార్కింగ్‌తో అద్దెకు ఇవ్వబడును. సంప్ర: ✆ 77023 22321, 0866 - 2451845.

■ విజయవాడ, బృందావన్ కాలనీ, నందమూరి రోడ్డులో 4 BHK & 3 BHK ఇండిపెండెంట్ హౌస్ విత్ లిఫ్ట్, జనరేటర్, పార్కింగ్‌తో డూప్లెక్స్ హౌస్ (గ్రౌండ్ & 4th ఫ్లోర్స్) రెసిడెన్స్/కమర్షియల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. అద్దె: 1,25,000/-. ✆ 9000333366 / 55.

■ న్యూ ఆర్టీసీ కాలనీ RR టిబెస్ బ్యాక్‌సైడ్ అపార్ట్‌మెంట్‌లో 3 BHK ఫ్లాట్ లిఫ్ట్ మరియు జనరేటర్ సౌకర్యంతో అద్దెకు కలదు. క్రైస్తవులకు ప్రాధాన్యత. ✆ 94400 37247

■ విజయవాడ, ప్రసాదంపాడు, సాయిమహల్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం : 501, S.Ft. 1750, కారు పార్కింగ్ సౌకర్యంతో కమర్షియల్/రెసిడెన్షియల్ అనుకూలమైన ఫ్లాట్ అద్దెకు కలదు. ✆ 94400 96734, 97008 79429

■ పాయకాపురం కోటిరెడ్డిపేటలో అన్ని వసతులతో కూడిన ఇండివిడ్యువల్ బిల్డింగ్, కార్ పార్కింగ్‌తో అద్దెకు ఇవ్వబడును. పనిమనిషి కావలెను ✆ 92488 69510

■ బందరు రోడ్, గోపాలరెడ్డి రోడ్డు మధ్యలో VJA మనోరమ హోటల్ ఎదురుగా షుమారు 800 చ॥అ॥ విస్తీర్ణం గల 1st Floor ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 9704724264

■ ప్రసాదంపాడు రవీంద్ర భారతి స్కూలు రోడ్డులో శ్రీసాయికృష్ణ రెసిడెన్సి I లో 3rd Floor SFI తూర్పు ఫేస్ 2BHK ఫ్లాట్ కారు పార్కింగ్‌తో అద్దెకు కలదు. సంప్ర: సెల్ నెం. 9393327621.

■ 2 BHK, Koka Chalapathi Rao Street, Vijaya Talkies Centre, Eluru Rd, Vijayawada. 9063239837

### TO-LET COMMERCIAL

■ 15'x22' అడుగుల కొట్టు (షాపు)/ గోడౌన్/ ఆఫీస్ కొరకు మొదటి అంతస్తులో కలదు. S.V.S. Complex, పొట్టి స్వామి వీధి, ఐరన్ సెంటర్, విజయవాడ. నెం. 9959711549

### LEASE

■ ఆటోనగర్ ఫేస్-3లో కోటిరెడ్డి రోడ్ లో 1800 S.ft., 1000 S.ft. గల షెడ్లు పవర్‌తో అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి : ✆ 98493 93989

### SERVICES

■ బ్యాంక్స్, ప్రైవేట్, లోన్లు కొరకు సిబిల్ స్కోర్ పెంచబడును. Writtenoff, Overdue, Suitfile, missmatching ఈసిసీసి, సిబిల్ స్కోర్ పెంచబడును. ✆ 92473 56217, శిష్టా, కాంప్లెక్స్, గుడివాడ.

### BUSINESS OFFER

■ Swastika Services Pvt. Ltd. కంపెనీలో పనిచేయుటకు Male/Female ఏజెంట్స్ కావలెను. Qul: 10th Class, మంచి జీతం+Incentives. సంప్ర 8267820117



■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. Ph: 9310515624, 8800496710

■ వెల్లుల్లి పొట్టు తీసే మిషనరీస్ అమ్మబడును (Peeled Garlic Missionaries for Sale) సంప్ర : రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. ఫోన్ : 8886325247

■ Distribution Invitation Invest 1 Lakh and above Get up to 1 Lakh & above/Month Contact: for more info: 7569560745

### FOR SALE

■ Black Granite Quarry (Hill Deposit) For sale. Outright Sale of Black Granite Quarry with Machinery (Patta Land 17 Acares) Monument Quality Approved for Export with Licence. Near to Khammam, Telengana State ✆ +91-7416444676, +91-7207326037

■ బాదంపప్పు KG-620/- (Jambo-780/-) జీడిపప్పు KG-580/- వాల్‌నట్స్ KG-1080/- అంజీర KG-950/- డ్రైఫ్రూట్స్ కాంబో, 8 వెరైటీస్ KG-1950/- సంప్ర ✆ 91053 69999

### చేపల చెరువు అమ్మకం

■ ప్రస్తుత ఏలూరు జిల్లా, మండవల్లి మండలములో 3 ఎకరాల చేపల చెరువు అమ్మకానికి కలదు. సీరియస్ కొనుగోలుదార్లు వెంటనే సంప్రదించండి ✆ 98854 52125

### ASTROLOGY

■ ఆదిత్య జ్యోతిష వాస్తు నిలయం- ఖచ్చితమైన విశ్లేషణతో ఏరంగంలోని వారికైనా అన్ని జాతక, వాస్తు విషయములు చూడబడును. దైవజ్ఞ శివోపాసకులు రామచంద్రగురు - కాకినాడ. ఫోన్ : 9392630449

### WANTED

■ Wanted Home Tuitions for VI & VII Cambridge Curriculum, with Fluency in English, Engineering Graduates or M.Sc Maths Candidates Prefered. ✆ 98493 40021.

■ టెలీకాలర్స్ & డి.టి.పి. ఆపరేటర్స్. శ్రీ అనూ పబ్లికేషన్స్, మాచవరం, విజయవాడ నందు పనిచేయుటకు కావలెను. ✆ 98486 22422, అనుభవం గలవారికి ప్రాధాన్యత.

■ MG రోడ్‌లోని మాల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ 8 గం: 12 వేలు, 12గం.: 16వేలు, ESI + PF కలదు & ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ✆ 63010 23464, 73965 52767

■ టాటా ఏస్ వాహనము నడుపుటకు లైసెన్స్ కలిగిన ఆటో డ్రైవర్లు విజయవాడ లోకల్ నందు పనిచేయుటకు కావలెను. మంచి జీతం. సీతారామపురం, విజయవాడ. ✆ 97040 70426

■ 1 గ్రామ్ జ్యూయలరీ షాపులో పనిచేయుటకు సేల్స్ గరల్స్ కావలెను. వ : 18-30, Q: పాస్, శాలరీ, 12,000/- సంప్ర : సాయి శ్రీనివాస పెరల్స్, 89, స్వర్ణలోక్ కాంప్లెక్స్, VJA-2 ✆ 98483 17372

■ 5 రూట్, రామవరప్పాడు, ఆటోనగర్ ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (M/F) కావలెను. శాలరీ : 13,000/-, Q:10th (P/F), Age 50 below ✆ 97034 65118

■ విహారి హోండా సింగ్‌నగర్ షోరూమ్ నందు పనిచేయుటకు ఎకౌంటెంట్స్ కావలెను. సంప్రదించండి ✆ 97032 18816

■ విజయవాడలో ఇంటి దగ్గరే ఉండి పేషెంట్‌ని చూసుకొనుటకు మెడికల్ అనుభవం ఉన్న Male కాంపౌండర్ / నర్సులు / అటెండర్ కావలెను. రూమ్ + భోజనం + మంచి జీతం. ✆ 98853 99999

■ రామకృష్ణ హోంకేర్ సర్వీస్: VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులసేవకు వంట/ఇంటిపని, టేకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 8639756217, 8639756214

■ Need Accounts Manager Male Candidates only. Cont : P. Subbaraj & Co. Kondapalli. ✆ 73863 98049

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244

■ విజయవాడలో ప్రముఖ చెప్పుల తయారీ కంపెనీ ప్రొడక్ట్స్‌కు ఏ.పి.లో డిస్ట్రిబ్యూటర్లు మరియు రిప్రజెంటేటివ్స్ కావలెను. ✆ 939 89 88 299

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు 18-30 సం॥లోపు. హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ స్త్రీ/పు టెలీకాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, జిల్లాల వారీగా డోర్ టు డోర్ సర్వీస్ చేయుటకు రోహిణి Free Registration www.rohinimarriagelines.com ✆ 94401 57931

■ విజయవాడ దబ్బావాలకు లోకల్‌గా పని చేయుటకు ఉత్సాహవంతులైన 2 వీలర్ కలిగిన పార్ట్‌టైం డెలివరీ బాయ్స్ కావలెను. ✆ 99487 08094, 78936 40640.

■ విజయవాడ మొగల్రాజపురంలోని ప్రముఖ స్వీట్ షాప్ నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్ గర్ల్స్ పార్ట్ అఫ్ ఫుల్ టైం కావలెను & గూడ్స్ ఆటో డ్రైవర్ కావలెను 9052882299

■ Need Tele callers, Counselors, Incharges, Vice Principals for a renowned Educational Institution in Vijayawada. Qualification: Any Degree, Good communication skills. Salary - 10,000 to 30,000 ✆ 94941 88688

■ మ్యారేజ్ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి గల F ఇన్‌చార్జ్ కావలెను. జీ: 20,000/-, F రిసెప్షనిస్ట్, జీ : 15,000/- కావలెను. Q: డిగ్రీ, అశోక్‌నగర్, VJA-7 ✆ 8790 599 799

■ కేసరపల్లి దగ్గర సైట్‌లో (నైట్) పని చేయుటకు సె॥ గార్డ్స్ వెంటనే కావలెను. 12 గం॥ డ్యూటీ, జీతం: 14K & మొగల్‌రాజపురంలో ఆడ మనిషిని చూసుకొనుటకు స్త్రీలు కావలెను. ✆ 93911 11702

■ JSK Technologies Hiring Web Data Analyst's - 6 No's, Qul: BE / B.Tech/ Any Degree (English Mudium Only) Freshers Prefered. 1yr Agrement Must. Sal: 14K pm. Office Timings 9am - 7pm. ✆ 9515979719 E-mail: careers@jsktechnologies.in

■ టీమ్ లీడర్స్ కావలెను. సొంత గ్రామం, మండలాల్లో ఫోన్, ఇంటర్నెట్ ద్వారా మంచి ఆదాయం. ఇన్సెంటివ్స్ + బోనస్. వ॥ 20. టీం వర్క్, కంపెనీ డెవలప్‌మెంట్కై ✆ 83418 68943

■ Wanted Teachers to teach Elementary classes. * Freshers also can apply. Children's Garden E.M. School, Pamarru Road, Gudiwada. ✆ 89850 61107

■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. 040-41892545

■ మా ఆఫీసు న్యూ ప్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 91777 36926

■ విజయవాడలో గల మా ఆఫీసు నందు Documentation Work చేయుటకు Female Staff కావలెను. 70956 56039 (HR Manager) Sal: 12,000/- Q: Inter & above Age: 18 to 32 years

■ విజయవాడ గవర్నర్‌పేటలో క్రైస్తవ బుక్ షాపులో క్యాలెండర్ వర్క్ చేయుటకు 20-30 సం॥ల లోపు యువకులు కావలెను. జీతం: 15,000/-. సంప్ర: 98662 68791, 72072 42672

■ VJAలో ఆటోమొబైల్ రిటైల్ షాపులో పనిచేయుటకు 2 సం. అనుభవం గల సేల్స్‌మెన్స్, గోడౌన్ వర్కర్స్ కావలెను. జీతం: 12-15K ✆ 95028 14024, 9000 778 748.

■ మార్కెటింగ్ నిమిత్తం కావలెను. టూ వీలర్ కలిగి ఉండవలెను. మంచి జీతం మరియు బెనిఫిట్స్ ఇవ్వబడును. సంప్ర : ✆ 92900 09111

■ జగ్గయ్యపేటలోని ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 9966108455, 9160782031

■ Teaching, Research & Administrative Experience. Accreditation & Regulatory. Interested candidates can visit our website https://www.ncpacsag.ac.in for more information. DATE OF INTERVIEW 31st, October, 2023 between 11.30 am to 1.30 pm Come along with your personal application, resume and all Original and one set of Xerox certificates from SSC to M.Pharmacy or Pharm-D with the specialisation in Pharmacology & Pharmaceutical Science for faculty and Doctrol degree for the post of Principal. Experience is a must for any post. President / secretary and Correspondent. Contact 9912342142

■ కేర్ టేకర్స్ కావలెను. గుంటూరులో మా ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారికి ఇంటి వద్ద మరియు ఆఫీసు వద్ద బాగోగులు చూసుకొనుటకు ఏ బాదరబంది లేని మగవారు మాత్రమే కావలెను. జీతము: 12,000/- మరియు బోనస్: 40,000/- కనీసం 10వ తరగతి చదివి ఉండవలెను. భోజనం, వసతి కల్పించబడును. వివరములకు 9010298252, ఫోన్ నెంబరును సంప్రదించగలరు.

■ విజయవాడలో పెద్దవారికి చేదోడుగ ఇంటి మరియు అన్ని పనులలో సహాయం చేస్తూ కార్ డ్రైవర్‌గా కూడా సహాయపడే గౌరవ కుటుంబానికి చెందిన వ్యక్తి (జీ॥ 30,000/-) కావలసిన వారు 8074755989.

■ GNM /ANM / ఆయాలు (House Keeping) ప్రముఖ గైనకాలజీ హాస్పటల్‌లో పనిచేయుటకు అనుభవము కలిగిన Sisters, ఆయాలు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. Universal Women Care, Near BenzCirle, Vijayawada. ✆ 98856 80009

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ:15000-40000/- ఫ్రీ రూమ్+భోజనం. Hyd, Ph: 8919613984

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వంట/ఇంటి పని చేయుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ. 20K, ఫోన్ 8977639662, 8977639663

■ Tanmayee ఓల్డేజ్ హోమ్, YSR సర్కిల్ వద్ద, పైపుల రోడ్డు, విజయవాడ. RMPలు, ఆడ, మగ వర్కర్లు, వంట మనిషి కావలెను. వయస్సు 20 నుండి 50 సం॥ Ph: 9652423559/ 7093911010/ 9573000987

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి వంట మనుషులు, వార్డ్ బాయ్స్, ఆయాలు, భార్యాభర్తలు, గార్డెన్ పని & ఆవులు చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. Ph: 9391036931, 9246585901

■ ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన మెంటార్స్ (500+టీం మెంటర్స్) కావలెను. ఫోన్ : 7386856819, 7386886819

■ శ్రీ పాండురంగ మెగా ఐస్ క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాప్) లో ప.గో.జిల్లా, పాలకొల్లు AP లో పనికి హెల్పర్స్ యువకులు కావలెను. జీతం+వసతి+భోజనం+టిఫిన్+ టీ ఫ్రీ. ఫోన్ : 9346621376

■ MS కంపెనీ నందు టెలికాలర్స్ గా పనిచేయుటకు పార్ట్ టైమ్/ఫుల్ టైమ్. మేల్/ఫీమేల్ వెంటనే కావలెను. అర్హత: 10th, జీతం: 16,000 నుండి 18,000 వరకు. ఫోన్ : 7416287427, 7082258968